

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 17 జనవరి 2025 పేజీలు 8


# జైపాల్‌రెడ్డికి ఘన నివాళులు


## దివంగత ఎస్. జైపాల్‌రెడ్డి సమర్ధుడైన రాజనీతిజ్ఞుడు గొప్ప పార్లమెంటేరియన్ : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉత్తమ పార్లమెంటరియన్,గొప్ప రాజనీతిజ్ఞుడు స్వర్గీయ ఎస్. జైపాల్‌రెడ్డిగారని, రాష్ట్ర,దేశ రాజకీయా ప్రయాణంలో మహోన్నతమైన వ్యక్తిగా నిలిచారని,నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం నెక్లెస్ రోడ్డులోని పి.వి. మార్గ్ స్ఫూర్తి స్థల్‌లో మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి 83వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని జైపాల్‌రెడ్డి సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏమ్మెల్యేగా,పార్లమెంట్ సభ్యులుగా,రాజ్యసభ సభ్యులుగా అత్యుత్తమ పార్లమెంటరియన్,గొప్ప రాజనీతిజ్ఞుడుగా ఎంతో గుర్తింపు పొందారని ఆయన గుర్తు చేశారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,ఖైరతాబాద్ మండల తహసిల్దార్ నయీముద్దీన్,బల్దియా,అర్ అండ్ బి.,ఎలక్ట్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలు జారీ

## ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు .రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శ కాలను విడుదల చేసిన నేపథ్యములో ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని , ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. నేటి నుండి 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అధికారుల బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తాయన్నారు. ఈ సదవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ సూచించారు.కొత్తగా ఆహార భద్రత కార్డుల(రేషన్) జారీ ప్రక్రియకు సంబంధించిన లబ్దిదారుల దరఖాస్తులపై సర్వే ప్రారంభమవుతుంది. కుల గణన సర్వే దరఖాస్తుల ఆధారంగా రేషన్కార్డులు లేని కుటుంబాల జాబితాను తయారు చేశారు. ఈ జాబితా జీహెచ్ఎంసీ కమిషనర్కు ప్రభుత్వం పంపించింది. ఇందులో అర్హులైన వారిని గుర్తించేందుకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, సివిల్ సైప్లె అధికారులు ఈ పరిశీలనలో పాల్గొంటారు. కొత్త రేషన్కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు విడుదల చేసింది. ఈనెల 26 నుంచి రేషన్ కార్డుల మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులను జారీ చేసింది. రేషన్ కార్డుల అర్హత ప్రమాణాల పరిశీలనకు ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. ఉపసంఘం నిర్ణయాల ప్రకారమే రేషన్ కార్డుల జారీ జరుగుతుంది. ఇటీవల జరిగిన కుల గణన సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా సిద్ధం చేశారు.కొత్త ఆహార భద్రత కార్డుల జారీ సంబంధించి విధి విధానాలు ఇలా ఉన్నాయి. కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా జిల్లా కలెక్టర్లు/జీహెచ్ఎంసీ కమిషనర్కు క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించబడుతుంది. మండల స్థాయిలో ఎంపీడీఓ/యూఎల్బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులు. జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)/డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారు.ముసాయిదా జాబితాను గ్రామసభ లేదా వార్డు సభలో ప్రదర్శించి చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారు.

# కుట్టు మిషన్‌లు పంపిణీ

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..పారిశ్రామిక వేత్త బబ్బూరి బాలరాజు గౌడ్ సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని రోటరీ క్లబ్ కంపెనిలో ప్రముఖ పారిశ్రామిక వేత్త బబ్బూరి బాలరాజు గౌడ్ ఆర్థిక సహాయంతో కుట్టుమిషన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,బన్నాల దేవేందర్ రెడ్డి మాజీ కార్పోరేటర్లు కొత్త రామారావు,గుండారపు శ్రీనివాస్ రెడ్డి.బీఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,పనగట్ల చక్రపాణి గౌడ్,ఎంకిర్యాల నర్సింహా,మల్లేష్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముగిసిన

# అంతర్జాతీయ కైట్ అండ్ ఫెస్టివల్

## 19 దేశాల కైట్ ప్లేయర్స్ మెమోంటోలు బహుకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ ప్రపంచ స్థాయికి చేరేలా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ మూడు రోజులపాటు నిర్వహించిన ఉత్సవాలు అంగరంగ వైభవంగా,ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించామని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డా. వె న్నెల గద్దర్ అన్నారు. గురువారం రాత్రి అంతర్జాతీయ కైట్స్ అండ్ స్వీట్స్-2025 ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ కైట్ ప్లేయర్స్‌లను ఆమె ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను ప్రత్యేకంగా టూరిజం కార్యదర్శి స్మితా సబర్వాల్, నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్,టూరిజం సంచాలకులు మామిడి హరికృష్ణలతోకల్సి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని 13 రాష్ట్రాలు, 19 దేశాల కైట్ ప్లేయర్స్ ఈఉత్సావంలో పాల్గొన్నారని,1200 స్టాల్స్‌ను ఏర్పాటు చేయడంతో 15ల క్షలకు పైగా ప్రజలు తిలకించారని ఆమె చెప్పారు. దేశంలో తెలంగాణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇక్కడ చేపట్టిన కార్యక్రమంద్వారా తెలంగాణ ప్రపంచ పటంలో నిలుస్తుందని,ఈ మూడు రోజుల కార్యక్రమంను అన్ని శాఖల సహకారం, సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని ఆమె తెలిపారు.

మిగతా 3లో

# కార్యకర్త స్థాయి నుండి మండల అధ్యక్షుడిగా యాధిష్

## పార్టీ బలోపేతానికి కృషి


తుక్కుగూడ ఫ్రీ హెల్త్ క్యాంపు బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్‌కు సన్మానం

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 16): సామాన్య కార్యకర్త స్థాయి నుండి మండల అధ్యక్షుడుగా మండలంలోని డబిల్ గూడ గ్రామానికి చెందిన టి యాధిష్ ఎన్నికైన్నారు. రాజకీయ ప్రస్థనం: 1990 నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ లో పనిచేసి, 1993 సంవత్సరంలో ఆర్‌ఎస్‌ఎస్ లో ప్రథమ వర్ష పూర్తిచేసి, 1999 సంవత్సరంలో ఉమ్మడి పెండ్యాల గ్రామ బీజేపీ అధ్యక్షునిగా, 2003 సంవత్సరంలో


వికాస్ తీర్ధయాత్ర బైక్ ర్యాలీలో


యువ మోర్చా కార్యవర్గం సమావేశంలో మాట్లాడుతూ యాధిష్

బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, 2007 నుండి 2014 వరకు రెండు పర్యాయలు బీజేవైఎం మహేశ్వరం మండల శాఖ అధ్యక్షునిగ పనిచేసి,2014 నుండి 2018 వరకు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసి 2018 నుండి 2024 వ సంవత్సరం వరకు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా పనిచేయడం జరిగింది. పార్టీ అభివృద్దికి అనేక ఉద్యమలు ,పోరాటలు చేశారు. బీజేపీ జిల్లా పార్టీ మహేశ్వరం మండల శాఖ బిజెపి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన్నట్లు ప్రకటించింది. ఈ సందర్భగా యాధిష్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ గ్రామ గ్రామన బలోపేతనికి కృషి చేస్తామని అన్నారు. మండల అధ్యక్షుడి పదవి రావడానికి కారణం అయినా బస్వ పాపయ్య గౌడ్‌కి, మిద్దె సుదర్శన్ రెడ్డికి . ప్రత్యేక



శంషాబాద్‌లో కార్గిల్ విజయ్ దివాస్ సందర్బంగా కొవ్వత్తుల ర్యాలీ


నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయాలని ధర్నాలో


ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్‌కు కత్తి బహుకరిస్తున్న యాధిష్

దన్యవాదాలు తెలిపారు.

## బీజేపీ తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షురాలుగా హేమలతరాజుగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 16): భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలుగా తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బరిగెల హేమలతరాజుగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా పార్టీ ప్రకటించింది.ఈ సందర్భంగా హేమలతరాజుగౌడ్ మాట్లాడుతూ. నా పై ఎంతో నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ అభివృద్ధికై మరింత కష్టపడి పనిచేస్తానని తెలియజేస్తూ. నమ్మకంతో పార్టీ బలోపేతనికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బాధ్యతను అప్పగించిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, తుక్కుగూడ మున్సిపల్ మాజీ అధ్యక్షులకు, కౌన్సిలర్లకు,సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ రెచ్చిపోతున్న గంజాయి ముఠా : టి.మాధవరెడ్డి


గంజాయి వినియోగంలో యువకులు (ఫైల్)

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 16) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వేస్టండ్ కాలనీలో నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్నారని, దీంతో స్థానిక ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని టి.మాధవరెడ్డి అన్నారు. పెరిగిపోతున్న గంజాయి మాఫీయాపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా యువత ఈ మత్తుకు ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వివరించారు. ఈ సందర్భంగా టి.మాధవరెడ్డి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం, సంబంధిత నేరాలు ఏ సంఘం సామాజిక ఆకృతికి హానికరమని, ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణ చర్య అవసరమన్నారు. అధికారులు, ప్రజల నుంచి చర్యలను ప్రోత్సహించడం ద్వారా అవగాహన పెంచి గంజాయిని నిర్మూళనకు కృషి చేయాలన్నారు. ఈ గంజాయి నేరస్తులపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అప్రమత్తత ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నివారణ వ్యూహాలు, నిఘా వ్యవస్థలను అమలు చేయడానికి పోలీసు వ్యవస్థ కృషి చేయాలన్నారు. గంజాయి నివారణకు పూర్తి స్థాయిలో శ్రమించాలని సూచించారు.

# మాడ్గులలో దివంగత సూధినికి ఘన నివాళులు

- మండల వ్యాప్తంగా తరలివచ్చిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సూధిని భూమికను కొనియాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16): విలువలతో కూడిన రాజకీయాలు సల్పి మాడ్గులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన దివంగత సూధిని నేటి తరం యువతకు ఆదర్శప్రాయులని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యులుగా పలుమార్లు చట్టసభలకు ఎన్నికైన ఆయన తనకున్న సత్సంబంధాలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు జాతీయస్థాయిలో అప్పటి యూపిఏ ప్రభుత్వంలోని అన్ని భాగస్వామ్య పార్టీలను ఒప్పించిన ఘనత జైపాల్‌రెడ్డిదని బికెఆర్ పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డుగ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 83వ జయంతి కార్యక్రమాన్ని గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ ఛైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి, ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, విజయడైరీ ఛైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మాడ్గుల- మాల్ ప్రధాన రహదారి పక్కన ఉన్న సూధిని విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు, కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి, కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసాని గోపాల్‌రెడ్డి, సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శరత్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, కల్లు తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు అల్వాల వెంకటయ్యగౌడ్, నేనావత్ రాజునాయక్, జడల అంజయ్య, బావండ్లపల్లి నర్సింహ్మా, వెంకటయ్య, కాట్రావత్ సురేష్‌నాయక్,బోదాసు వెంకటయ్య, మసున విష్ణునేత, వడ్డేపల్లి నవీన్‌గౌడ్, ఎర్కలి శివగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్‌లతో పాటు మాడ్గుల మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, అవురుపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ బాలమోని వెంకటయ్యగౌడ్, మార్కెట్‌కమిటి డైరెక్టర్లు పల్లె జంగయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్ మహిథళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు విజయరెడ్డి, సూధిని అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎంపీలను కలిసిన చేవెళ్ల బీజేపీ అధ్యక్షులు



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జనవరి 16)భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులుగా నియమితులైన అత్తెల్లి అనంత్ రెడ్డి చేవెళ్ల, మెదక్ ఎంపీలు విశ్వేశ్వర్ రెడ్డి, రఘు నందన్ రావు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జాల ప్రేమేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్ల ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నిరంతరం పాటుపడాలని, అందరిని కలుపుకుని పార్టీ కోసం పని చేయాలని వారు అనంత్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శర్వాలింగం, మాజీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు, నాయకులు సామ మాణిక్య రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, చాకలి శ్రీనివాస్, శంకర్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విజయసింహారెడ్డి, బాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మచందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొత్తూరులో 'మల్లన్న' 'పోచమ్మ' పట్నాలతో భక్తులు

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 16): కొమరవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సంక్రాంతి పర్వదినం తర్వాత వచ్చే మొదటి వారం మల్లన్న స్వామి, పోచమ్మ దేవత 'పట్నాల'తో శివసత్తులు వైభవంగా నిర్వహించారు. గురువారం కందుకూరు మండలంలోని కొత్తూరులో పోచమ్మ దేవాలయం ఆవరణలో వివిధ ఆకారాలలో 'పట్నాలు' వేశారు. శివసత్తులు భక్తులు పట్నం దాటారు. చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కృత్రిమ మేధ ద్వారా విద్యా రంగంలో సంస్కరణలు సాధ్యమే

## డిఫెన్స్ పరిశోధన విభాగం పూర్వ సెక్రటరీ డాక్టర్ సతీష్ రెడ్డి






హైదరాబాద్ మెజార్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : క్యాలికులేటర్లు వచ్చిన మొదట్లో ఇక మనిషి తెలివితేటలకు పనివుండదని విమర్శించిన రోజుల్లోనే కంప్యూటర్లు వచ్చాయని, వీటితో మనుషులకు ఉద్యోగాలు దొరకవని అన్నారని, ఈరోజు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృాఎత్రిమ మేధ) ద్వారా ప్రపంచంలోనే అద్భుతాలు సృాఎష్టించే రోజులు వచ్చాయని, తక్కువ అంచనా వేసుకునేదానికన్నా మనిషి ఎప్పుడూ ప్రగతివైపు ఆలోచిస్తూ ముందడుగు వేయాలని ఏరోనాటికల్ సొసైటీ అఫ్ ఇండియా ప్రెసిడెంట్, రక్షణశాఖ పరిశోధన అభివృాఎద్ధి మాజీ సెక్రటరీ డాక్టర్ సతీష్ రెడ్డి. అన్నారు. లో మరియి మిడిల్ ఇన్ కమ్ దేశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా విద్యారంగంలో తీసుకుని రావాల్సిన సంస్కరణలపై ప్రపంచబ్యాంక్ ప్రతినిధులు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ సహకారంతో ఏర్పాటు చేసిన సమావేశం గురువారం గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా కన్వెన్షన్ సెంటర్ లో జరిగింది. ఈ సమావేశంలో ప్రపంచ బ్యాంకు అనలిటిక్స్ మరియు రీసర్చ్ టీమ్ ఆర్థికవేత్త డాక్టర్ శారదా శ్రీనివాసన్ పాల్గొని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విద్యారంగంలో తీసుకుని రావాల్సిన విషయాలను చర్చించారు. ప్రపంచంలోనే భారతదేశం యువత జనాభాలో అగ్ర భాగాన ఉందని, ఏటా సుమారు నాలుగున్నర కోట్ల మంది హై స్కూల్ వరకు చేరుకుంటున్న విద్యార్థులకు టక్నాలజీ ప్రాధాన్యాలను వివరించడం వలన విద్యారంగంలో గొప్ప ప్రగతిని సాధించవచ్చన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని సుమారు 1500 ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏటా ఒకటిన్నర లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు చదువుతున్నారని, టెక్నాలజీ రంగంలో విద్యార్థులు అవగాహన ఏర్పరుచుకున్నవుడు ప్రపంచంలోనే భారతదేశానికి ఏ దేశం పోటీ రాదన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజన్స్ ద్వారా టీచింగ్, లెర్నింగ్ లో సమూల మార్పులు తీసుకురావచ్చన్నారు. కేవలం బెంగ ళూరు, హైదరాబాద్ నగరాల్లోనే




సుమారు 20 వేల మంది ఆర్టిఫిషియల్ ఇంటెలిఇజిన్స్ రంగంలో పనిచేస్తున్న సిబ్బంది వున్నారని, వీరి సేవలు కూడా విద్యారంగ సంస్కరణలకు ఉపయోగించుకోవాలని డాక్టర్ సతీష్ రెడ్డి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పూర్వ విద్యాశాఖ మాత్యులు డాక్టర్ ఆదిమూలవు సురేష్ మాట్లాడుతూ గ్రామాల్లో చదివే పిల్లలకు కంప్యూటర్ అవగాహన కల్పించి తెలుగుతో పాటుగా అద్భుతమైన ఇంగ్లీష్ మాట్లాడ గలిగే విద్యార్థులుగా ఆ రాష్ట్ర విద్యార్థులను తక్కువ కాలంలో తయారు చేయగలిగామని, కృా ఎత్రిమ మేధ ద్వారా టీచర్ ట్రైనింగ్, సిలబస్ మార్పులు, బోధనా పద్ధతులు అన్నింటిలో కూడా మార్పులు సాధ్యమని నిరూపిం చామన్నారు.డాక్టర్ మృాఎత్యుంజయప్ప మాట్లా డుతూ విద్యార్థుల్లో 40 శాతం మంది సాంకేతికత వైపు మొగ్గు చూవుతున్నప్పటికీ ఆధునిక సాంకేతిక ꠰తను ఉపయోగించుకోలేక పోతున్నారన్నారు. కృాఎత్రిమ మీద ద్వారా ఆపరేషనల్ ఎఫిషియన్సీ అంటే, ప్రశ్నా పత్రాల రూపకల్పనలో, హైపర్ పర్సనలైజ్డ్ లర్నిగ్ , బిజినెస్ మోడల్ తదితర వాటి ద్వారా మార్పులు సాధ్యమన్నారు సమావేశంలో పాల్గొన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టరో డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ బోధనారంగంలో కృాఎత్రిమ మేధను ఉపయోగించుకుని ప్రాథమిక విద్యా దశలోనే ఎన్ రోలెమెంట్ శాతాన్ని పెంచవచ్చని, క్వాలిటీ ఎడ్యుకేషన్ కూడా సాధ్యమని అన్నారు.గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యు. చంద్ర శేఖర్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన మేధావి వర్గానికి చెందిన డాక్టర్ బాల సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఓరా, డాక్టర్ మృాఎత్యుంజయప్ప, డాక్టర్ సత్య, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ లోహిత్, శశిధర్, సునీత ఆనంద్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన అంతర్జాతీయ కైట్ అండ్ ఫెస్టివల్



**మొదటి పేజీ తరువాయి :**ఈ సందర్భంగా వివిధ నృత్యాలతోపాటు ప్రముఖ గాయని మంగ్లీ,సత్యవతి పాడిన పాటలు ప్రజలను ఎంతగాన ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహేష్,మెడికల్ శాఖ,జి.హెచ్.ఎం.సి.,పోలీస్, ఆర్ అండ్ బి.,మెట్రో వాటర్‌వర్క్స్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# మీషో క్లైయిమ్‌ల ప్రక్రియలో సంస్కరణలు

## పారదర్శకత నమ్మకానికి ప్రాధాన్యం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశవు ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్ఫారమ్ మీషో, క్లైయిమ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రగతిశీల మార్పులు చేసింది. మే 2024 నుండి, మీషో క్లైయిమ్ పరిష్కార సమయాన్ని 70% తగ్గించి, 3.4 మిలియన్ల నిజమైన క్లైయిమ్లను విజయవంతంగా ఆమోదించింది. **ప్రధాన చర్యలు:**జనరేటివ్ : సరఫరా గొలుసు లోపాలను గుర్తించడం.బలమైన ధృాఎవీకరణ చర్యలు: 15,000 నాన్-కాంప్లెంట్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ల తొలగింవు.సురక్షిత ప్యాకేజింగ్: బార్కోడెడ్ ప్యాకేజింగ్ ద్వారా ట్రేసబిలిటీ మెరుగుదల.విక్రేత మద్దతు: న్యాయమైన రీయింబర్స్మెంట్ విధానాలు, తప్పుడు క్లైయిమ్లపై చురుకైన చర్యలు.మీషో ఈ చర్యల ద్వారా పారదర్శకతను పెంచి, విక్రేతలకు నమ్మకమైన వాణిజ్య వేదికను అందిస్తుందన్నారు.

# రిపబ్లిక్ దినోత్సవం నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు

★ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

★ అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తాం

★ మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో రూ.44 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనుల ప్రారంభం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేడ్చల్ మేజర్ న్యూస్ (జనవరి 16): రిపబ్లిక్ దినోత్సవం నుంచి రాష్ట్రంలో అర్హులైన రైతులకు ఎకరాకు రూ.6 వేల రైతు భరోసా, ఇళ్ల స్థలం ఉంది అర్హులైననిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను ఇచ్చే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో రూ.44 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పురపాలక చైర్మన్ దీపికనర్సింహా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ తో కలిసి రూ.38 కోట్ల అమృత్ పథకం నిధులతో 5 మంచినీటి ట్యాంకులు, రూ. 6 కోట్ల నిధులతో అంతర్గత సీసీ రోడ్లు, యూజీడీలు, రూ.25 లక్షల నిధులతో తుమ్మ చెరువు కట్టకు కంచె వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 26 నుండి సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలలో ఎకరాకు రూ.6 వేలు రైతు భరోసా, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను అమలు చేయబోతున్నామన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో సాగుతున్నాయని మహేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు పాల్గొన్నారు.



# 20న రచయిత్రి స్వాతి శ్రీపాదకు సుశీలానారాయణరెడ్డి పురస్కారం ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్ న్యూస్ : రసమయి వ్యవస్థాపకులు డా.ఎంకె రాము ఆధ్వర్యంలో సుశీలా నారాయణారెడ్డి సాహితీపురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త స్వాతి శ్రీపాదకు ఈనెల 20న రవీంద్రభారతిలో సా.6గం.లకు ప్రదానం చేస్తున్నారు. జస్టిస్ రాధారాణి, డా.కేవీ రమణాచారి, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తదితరులు అతిథులుగా హాజరుకానున్నారు. కథ,నవల,కవిత్వం, అనువాద రచయిత్రి స్వాతి శ్రీపాద. 1953జూలై16 పుట్టినరోజు.నిజామాబాద్ బిర్కూర్ స్వస్థలం.ఎంఎ ఇంగ్లీషు , తెలుగు సాహిత్యంలో చదువుకోవడమే గాక సీఫెల్‌లో డిప్లమో చేసారు.కేంద్రీయ విద్యాలయంలో 1988-2010వకు ఇంగ్లీషు టీచర్‌గా ఉద్యోగం చేసి స్వచ్ఛంధ పదవీవిరమణ చేసారు. వాకిలి వెబ్ మ్యాగ్జైన్‌కు సంపాదక వర్గంలో ఉన్నారు.వసుధ పత్రికలో 1969తో స్వాతిశ్రీపాద తొలికథ 'జాకి' ప్రచురింపబడింది.ఇందూరుభారతిలో జాయింట్ సెక్రటరీగా వ్యవహరించారు.పలు సాహితీకార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు.69-74మధ్య 200 కథలు వివిధ పత్రికల్లో ప్రచురింపబడ్డాయి.నేషినల్ బుక్ ట్రస్టు కోసం పలు సాహిత్యపుస్తకాలను ఇంగ్లీషు నుండి తెలుగుకు ,తెలుగు నుండి ఇంగ్లీషుకు అనువాదం అందించారు. పలు నవలలను వెబ్ మ్యాగ్జైన్స్‌లో సీరియల్‌గా వచ్చాయి. స్వాతి శ్రీపాద సాహిత్యానికి ఎన్నో సాహితీసంస్థల నుండి అవార్డులను, సత్కారాలను పొందారు.లేఖిని సంస్థ కార్యదర్శిగా సేవలు అందించారు. అన్నిజిల్లాలనుండి సేకరించిన 300జానపద పాటలను ప్రసార భారతికోసం ఇంగ్లీషులోకి తీసుకువచ్చారు.2012లో ఉత్తమ రచయిత్రి అవార్డును తెలుగు యూనివర్సిటీ నుండి కీర్తిపురస్కారం అందుకున్నారు. పునరాగమనం, చిరుజల్లు కురిసెనా, టగ్ ఆఫ్ వార్ ,శిశిర వసంతం,చుక్కాని చిరుదీపం తదితర పుస్తకాలు వీరి నవలలు.కథాసంపుటాలు-మౌనవీణ, గోడలు,అవతలివైపు, మల్లెలు కనకాంబరాలు తదితర పుస్తకాలు కథాపుస్తకాలు.కవిత్వం-హృదయంలో అడుగులు, మనసుకు చూపుంటే, ఎడారులు ఎండమావులు, నదినై ప్రవహించాలని, సుప్తక్షణం, ఇక్కడ ఎవరైనా ఒకటే, ...తదితర పుస్తకాలు కవిత్వం వచ్చాయి. అనువాదాలు ,పలువురు ప్రసిద్ధ సాహివేత్తల పుస్తకాలను అనువాదం చేసారు స్వాతి శ్రీపాద. తనకు సుశీలానారాయణరెడ్డిపురస్కారం రావడం పట్ల స్వాతి శ్రీపాద ఓ పత్రికాప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

# డయేరియాతో వచ్చే డీహైడ్రేషన్‌కు 'డబ్ల్యుహెచ్‌ఓ ఓఆర్‌ఎస్'తో ఉపశమనం

## - ఇది యాపిల్, ఆరెంజ్ రుచులలో లభ్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్: డయేరియా కారణంగా కలిగే డీహైడ్రేషన్కు 'డబ్ల్యుహెచ్‌ఓ ఓఆర్ ఎస్'తో ఉపశమనం లభిస్తుందని కెన్వ్యూ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ ఆనందని తెలిపారు. డయేరియా రోగుల్లో డీహైడ్రేషన్ తరిమి కొట్టడమే లక్ష్యంగా 'డబ్ల్యుహెచ్‌ఓ ఓఆర్‌ఎస్' విడుదల చేశామన్నారు. ఇది శాస్త్రీయ ఆధారాలతో, నిపుణుల సిఫార్సులతో తయారు చేశామన్నారు. ఈ కొత్త ఉత్పత్తి యాపిల్, ఆరెంజ్ రుచులలో లభ్యమవుతుందని పేర్కొన్నారు. ఇది భారతదేశంలో నెంబర్ వన్ రెడీ-టు-డ్రింక్ ఎలక్ట్రోలైట్ డ్రింక్ బ్రాండ్గా గుర్తింపు పొందిందన్నారు. శాస్త్రీయంగా తయారైన ఫార్ములాతో ఇరవై సంవత్సరాలుగా రెడీ-టు-డ్రింక్ ఎలక్ట్రోలైట్ కేటగిరీని ముందుకు





తీసుకెళ్తున్నామన్నారు. భారతదేశంలో డయేరియా అనేది ఐదేళ్ల లోపు పిల్లల్లో మరణానికి మూడో ప్రధాన కారణంగా ఉందన్నారు. కెన్వ్యూ అధ్యయనం ప్రకారం.. 'భారతీయ వినియోగ దారులలో ఓఆర్‌ఎస్ తయారీ విధానంలో వ్యత్యాసం కారణంగా అస్మోలారిటీ వైవిధ్యం' (జర్నల్ ఆఫ్ అప్లైడ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ పత్రికలో ప్రచురితమైంది) ఓఆర్‌ఎస్ తయారీలో సరిగ్గా నీటి పరిమాణం కొలవడంలో పొరపాట్ల కారణంగా ఏర్పడే అస్మోలారిటీ మార్పులను, రుచి ఆధారిత అంశాలను వివరించిందన్నారు. ఇది 100 శాతం కచ్చితమైన అస్మోలా రిటీని కలిగి ఉంటుందన్నారు. ఈ సొల్యూషన్ త్వరగా కోలుకునేం దుకు, నీటి కాలుష్యాన్ని నివారిం చేందుకు, ఓఆర్‌ఎస్ తయారీ లోపాలను అ ధిగ విం చే ంద ుక ు సహాయపడుతుందని తెలిపారు. మా గ్లోబల్ సెల్ఫ్-కేర్ పోర్ట్ఫోలియోలో ప్రాధాన్యత గల బ్రాండ్ అన్నారు. ఈ సందర్భంగా కెన్వ్యూ బిజినెస్ యూనిట్ హెడ్ ప్రశాంత్ షిండే మాట్లాడుతూ డీహైడ్రేషన్ రోగుల ఆరోగ్యం మెరుగుదలలో ఎలా సహాయపడుతుందో అర్థం చేసుకోవడానికి ఆరోగ్య నిపుణులతో సన్నిహితంగా పని చేస్తున్నామన్నారు. టార్గెట్ చేయబడిన హైడ్రేషన్ అవసరాలను తీర్చడానికి విభిన్న ఆఫర్లతో మా పోర్ట్ఫోలియోను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఈ డ్రింక్ లాంచ్తో డయేరియా కారణమైన డీహైడ్రేషన్ స్పేస్లో అడుగుపెట్టి, రెడీ-టు-డ్రింక్ హైడ్రేషన్ సొల్యూషన్స్లో మా స్థానాన్ని బలపరుస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్వీఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డాక్టర్ సీ సురేష్ కుమార్ మాట్లాడుతూ డబ్ల్యుహెచ్‌ఓ ఓఆర్‌ఎస్ డయేరియా కారణమైన డీహైడ్రేషన్ చికిత్సలో గోల్డ్ స్టాండర్డ్ అన్నారు. ఇది హాస్పిటలైజేషన్ను తగ్గించి, తీవ్రమైన డీహైడ్రేషన్ వంటి సంక్లిష్టతలను నివారించగలదని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా దేవాలయాల అభివృద్ధి : డా. సత్యం శ్రీరంగం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అన్ని వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి గ్రామంలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల, మతాలకు రాజకీయాలకు అతీతంగా ఆలయాలను అభివృాఎద్ధి చేస్తామని అన్నారు. రాన్నున్న రోజుల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో అన్ని కమిటీలో పూర్తి స్థాయిలో నియామకాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానం నూతన ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టిముక్కల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాదు ప్రతాపరెడ్డి బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రషీద్‌కు తెలుగు కీర్తి పురస్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ శ్రీ కళావేదిక సంస్థ తరవున తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక అయ్యారీ మొహమ్మద్ అబ్దుల్ రషీద్ నగరానికి చెందిన మొహమ్మద్ అబ్దుల్ రషీద్ ప్రముఖ రచయిత అనువాదకుడు కవి. ఇప్పటివరకు 42 పుస్తకాలు వచ్చాయి. వాటిలో ఎనిమిది పుస్తకాలు స్వీయ రచనలు మిగతావి ఉర్దూ నుండి తెలుగులో అనువదించినవి. 2021లో రచించిన బంగరు దేశం నా దేశం కవితా సంపుటిని ఆచార్య కొలకలూరి ఇనాక్ రవీందభ్రారతిలో ఆవిష్కరించారు. గత 35 సంవత్సరాలుగా సాహిత్య రంగంలో చేస్తున్న కృాఎషిని గుర్తించిన శ్రీ శ్రీ కళావేదిక వారు ప్రతిష్టాత్మకమైన తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా★ పురస్కారానికై ఎంపిక చేశారు. ఈ సందర్భంగా 21 జనవరి 2025న విజయవాడలో జరుగునున్న సభకు ఆహ్వానించారు. తెలుగు రచయిత అబ్దుల్ రషీద్ సంతోషం ప్రకటిస్తూ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు శ్రీ కత్తిమండ ప్రతాప్ గారికి మరియు కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# వి.ఎస్.టి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు



రాంనగర్, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆల్ ఇండియా ఐ.ఎన్.టీ.యు.సి అధ్యక్షుడు,ఎఐసిసి, సిడబ్ల్యూసి సభ్యులు, ఐటియుసి జీబి వైస్ చైర్మన్,వి.ఎస్.టి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు,డాక్టర్ సంజీవ రెడ్డికి శాలువా కప్పి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐ.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్,వి.ఎస్.టి వర్కర్స్ యూనియన్ ఆఫిస్ బేరర్స్ కె.రాజు,ఎల్.డి.పాల్,జి.నాగేశ్,ఎ.ఆర్.శ్రీనివాస్ తదితరులు

# దుర్గాస్థలి ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉచిత వైద్య శిబిరం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని దుర్గాస్థలి శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఓనస్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. భక్తులు, కాలనీల వాసులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# ఆశీస్సులు



ప్రముఖ ప్రవచన కర్త , వాగ్దేవి వర పుత్ర సామవేదం షణ్ముఖశర్మ ని వారీ నివాసం లో కలిసి ఆశీస్సులు తీసుకున్న బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతా మూర్తి, భీమ్ సేన్ మూర్తి, సౌరబ్, రోశిణి. షణ్ముఖ శర్మ మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలని పరమేశ్వరుణ్ణి కోరుకున్నారు. అలాగే సనాతన ధర్మం మానవాళి పాటిస్తుందని అలాగే ఇంకా బలంగా ధర్మం నాలుగు వైపుల వ్యాప్తి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. గీతా మూర్తి మాట్లాడుతూ మనది ఋషి సంప్రదాయమన్నారు. **:ముషీరాంద్ మేజర్ న్యూస్**

# సేవా కళారంగాల్లో ప్రతిభ చూపుతున్న పెట్లు కొండలరావు





ముషీరాబాద్,మేజర్న్యూస్ : అమృత శ్రీవర్షిణీ సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు, మంచి గాయకుడు డా.కొండలరావు. ఎపికాజో ప్రొహెటిక బైబిల్ యూనివర్సిటీ (సౌత్ ఆఫ్రికా)సామాజిక సేవకు గాను డాక్టర్ పెట్లు కొండలరావు(మేడ్చెల్)కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈనెల 21న విజయవాడలో తెలుగు కీర్తి పురస్కారం అందుకోనున్నారు. కళారంగంలో చేస్తున్నసేవకు గానుఈ పురస్కారం వచ్చింది.శివాని ఆర్ట్స్ ఆధ్వర్యంలో కొండలరావుకు 2024మార్చిలో ఆణిముత్యం ప్రతిభా అవార్డును అందుకున్నారు .సేవాకార్యక్రమాల్లో భాగంగా దుప్పట్ల పంపిణి, అన్నదానం కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారు.వృధాశ్రమాల్లో



సేవలు అందిస్తున్నారు .పండ్లుపంపిణీ చేస్తున్నారు కొండలరావు. బెస్ట్ సోషల్సర్వీస్ అవార్డును మనం సంస్థ నుండి అందుకున్నారు.కళానిలయం సంస్థనుండి అవార్డులు, సత్కారం అందుకున్నారు. త్యాగరాయగానసభ , ఇతర కళావేదికలపై సినీ సంగీత విభావరులను నిర్వహిస్తూ నూతన గాయనీ గాయకులను ప్రోత్సహిస్తున్నారు.సమాజంలో సేవలను అందిస్తున్న సమాజసేవకులకు, గాయనీ గాయకులకు, వివిధ రంగాల్లో ప్రతిభావంతులను గుర్తించి సేవా రత్న అవార్డులను ప్రదానం చేస్తున్నారు.బిందులిమ్మ సాంస్కృతిక సంస్థనిర్వాహకులు ఆధ్వర్యంలో సత్కారం ,అవార్డును అందుకున్నారు.

# వనస్థలిలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

## కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి కైట్ ఎగుర వేసిన మిట్టా రామ్మోహన్

## పాడి పంటలు వృద్ధి చెంది అందరి ఇంట సిరులు కురవాలి : మిట్టా రామ్మోహన్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసంక్రాంతి పండుగ సంబురాలు వనస్థలిపురంలో ఘనంగా జరిగాయి. పండుగను పురస్కరించుకొని వనస్థలి వీధులు రంగు రంగుల ముగ్గుల, గొబ్బెమ్మలతో అలంకరించబడ్డాయి. యువత ప్లే గ్రౌండ్స్లో పతంగులు ఎగుర వేసి సంబురాలు చేసుకోగా, కాలనీల వాసులు, కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి డాబాలపై పతంగులు ఎగుర వేసి సంబురాలు చేసుకున్నారు. వనస్థలిపురం శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం వైస్ చైర్మన్ మిట్టా రామ్మోహన్ కుటుంబ సంభ్యులు, మిత్రులతో కలిసి డాబాపై పతంగులు ఎగుర వేసి సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఏడాదంతా కష్టపడి తమకు భోగ భాగ్యాలను ప్రసాదించిన పశువులను కనుమ పండుగ రోజు దైవ సమానంగా భావించి పాడి పంటలు మరింత వృద్ధి చెంది, వారింట సిరులు కురువాలని ఈ సందర్భంగా మిట్టా రామ్మోహన్ ఆకాంక్షించారు. కనుమ అందరి జీవితాల్లో మానసిక ప్రశాంతతను, ఉత్సాహాన్ని నింపాలని కోరారు.



# నవజాత శిశువు ప్రాణాలను కాపాడిన లిటిల్ స్టార్.. షీ ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్

- శిశువు గుండె భాగంలోకి వెళ్లిపోయిన లివర్, కిడ్నీలు, పేగులు,పుట్టుకతో ఏర్పడని డయాఫ్రం,
- కీహోల్ సర్జరీతో నయం చేసిన లిటిల్ స్టార్ అండ్ షి ఆస్పత్రి
- 20 వారాల గర్భధారణకు ముందు గుర్తించిన సమస్య



హైదరాబాద్,మేజర్ న్యూస్,(సిటీ ప్రతినిధి): మన శరీరంలో సాధారణంగా గుండె భాగానికి, ఉదర భాగానికి మధ్య ఒక గోడ లాంటిది ఉంటుంది. దాన్ని డయాఫ్రం అంటారు.దానివల్ల ఉదర భాగం లో ఉండే కాలేయం, మూత్రపిండాలు, కడువు, పేగులు లాంటివి పైన గుండె భాగంలోకి రాకుండా ఉంటాయి. కానీ, సౌదీ అరేబియాలో ఉంటున్న ఒక జంటకు వుట్టిన శిశువుకు..అసలు వుట్టుక తోనే డయాఫ్రం ఏర్పడలేదు. దానివల్ల కడువు, కాలేయం, మూత్రపిండాలు అన్నీ గుండె భాగంలోకి వచ్చేశాయి. ఇంత సంక్లిష్టమైన కేసును కేవలం కీహోల్ సర్జరీ మాత్రమే చేసి.. శిశువు ప్రాణాలను హైదరాబాద్లోని బంజారాహిల్స్ లోని లిటిల్ స్టార్ అండ్ షి ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ ఆస్పత్రి వైద్యులు కాపాడారు. ఇందకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన ప్రముఖ సీనియర్ నియోనటాలజిస్ట్ డాక్టర్ సతీష్ గంట విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.సౌదీ అరేబియాలో ఉంటున్న జంట డెలివరీ కోసం భారతదేశానికి వచ్చారు. మొదట నగరం లోని వేరే హాస్పిటల్ లో వివిధ పరీక్షలు చేసిన తర్వాత శిశువుకు ఈ సమస్య ఉందని వైద్యులు గుర్తించారు. చివరకు లిటిల్ స్టార్ అండ్ షి ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ అన్ని రకాల పరీక్షలు చేసి, ముందుగా ప్రసవం చేసిన తర్వాత...శిశువు వుట్టిన నాలుగోరోజున శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించాం.మామూలుగా అయితే ఇలా కడువు కూడా గుండె భాగంలోకి వెళ్లిపోతే చాలావరకు శిశువులు చనిపోతారు. ఊపిరితిత్తులు ఉండాల్సిన చోట ఉండకుండా పక్కకు జరగడంతో తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. పైగా.. ఇలాంటి శస్త్రచికిత్సలను సాధారణంగా ఓపెన్ పద్ధతిలో.. అంటే కోసి చేస్తారు. కానీ, శిశువు వయసు దృష్ట్యా, అత్యంత సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను కూడా మేం కీహోల్ పద్ధతిలోనే చేశాం. దాని ద్వారా ముందుగా వేర్వేరు ప్రదేశాలలో ఉన్న కీలక అవయవాలైన మూత్రపిండాలు, కాలేయం, కడువు లాంటివాటిని వాటి వాటి స్థానాల్లోకి ప్రవేశపెట్టాం. తర్వాత అవి మళ్లీ పైకి రాకుండా కృత్రిమ డయాఫ్రంను ఏర్పాటుచేశాం. తద్వారా.. శిశువు ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేకుండా కాపాడగలిగాం. ఇలాంటి పరిస్థితుల్లో శిశువును దాదావు మూడు లేదా నాలుగు నెలల పాటు హాస్పిటల్స్ ఉంచాల్సిన పరిస్థితి ఉండేది కానీ... అన్ని విధాలా శిశువును బాగు చేసి మేము మూడున్నర వారల్లోనే డిశ్చార్జి చేసి పంవుతున్నాం. ఇలాంటి సమస్య రావడమే చాలా అరుదుగా ఉంటుంది. పైగా, ఇలాంటప్పుడు చాలావరకు ఓపెన్ పద్ధతి లోనే శస్త్రచికిత్సలు చేస్తారు. దానివల్ల రక్తస్రావం ఎక్కువగా అవుతుంది. అందుకని ఇక్కడ ఈ కేసులో శిశువు ప్రాణాలను కాపాడాలని.. అందులోనూ వీలైనంత తక్కువగా రక్తస్రావం ఉండేలా చూడాలని భావించి మేం కీహోల్ పద్ధతిలోనే శస్త్రచికిత్స చేశాం అని డాక్టర్ సతీష్ గంట తెలిపారు. ఆస్పత్రికి.. వైద్యులకు కృతజ్ఞతలు: మా శిశువుకు ఇంత పెద్ద సమస్య ఉందని తెలిసి పైప్రాణాలు పైనే పోయాయి. దీనికి అసలు చికిత్స ఉందా, ఉంటే ఎవరు చేస్తారని పలు రకాలుగా ప్రయత్నించాం. చివరకు బంజారాహిల్స్ లోని లిటిల్ స్టార్స్ అండ్ షి ఆస్పత్రి గురించి తెలిసి ఇక్కడకు వచ్చాం. ఇక్కడి వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది ఎంతో బాగా శస్త్రచికిత్స చేశారు. పెద్ద పెద్ద కోతలు లేకుండా మూడు చిన్న రంధ్రలు చేసి, దాంట్లోంచే అంతా నయం చేసేశారు. మా బిడ్డ ప్రాణాలు కాపాడిన వైద్యులకు, లిటిల్ స్టార్స్ అండ్ షి ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ ఆస్పత్రి యాజమాన్యానికి, ఇక్కడి వైద్యబృందానికి, సిబ్బందికి అందరికీ కృతజ్ఞతలు తెలువుకొంటున్నామని శిశువు తండ్రి చెప్పారు.

# షరువైన రేషన్ కార్డు లబ్ధిదారుల వెరిఫికేషన్

- అర్హులకే ప్రభుత్వ పథకాలు
- కార్పొరేటర్ గద్దం మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వం జనవరి 26 నుంచి అందించే నాలుగు నూతన కొత్త పథకాల్లో భాగంగా, రేషన్ కార్డు లబ్ధిదారుల వెరిఫికేషన్ గురువారం కింగ్ కోఠి మైదాన్ గల్లీలో నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ గద్దం మహాలక్ష్మి రామన్ గౌడ్ స్వయంగా అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారుల ఇండ్లకు పరిశీలనకు వెళ్లారు. డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ అర్హులను గుర్తించేందుకు అధికారులతో కలిసి వివరాలను సేకరించారు. ప్రభుత్వం నూతన పథకాలు అర్హులకు మాత్రమే అందాలనే పట్టుదలతో ఉండడంతో, పకడ్బందీ సర్వే ని చేపట్టారు. అవినీతికి, అనర్హతకు తావు లేకుండా పథకాలు అందించే బాధ్యత అధికారుల భుజస్కంధాలపై ఉండడంతో డిప్యూటీ కమిషనర్ సిబ్బందితో కలిసి కార్పొరేటర్ సూచన మేరకు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పథకాలలో రాజకీయ ప్రమేయం ఉండదని, అర్హులకు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని కార్పొరేటర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్, శేఖర్, జగదీష్, మన్సూర్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్సిటీ ఎం.బి.ఏ ఎంట్రన్స్ టెస్ట్, దరఖాస్తు చివరి తేది ఫిబ్రవరి 15,

## గోడ పత్రికను ఆవిష్కరించిన వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి



హైదరాబాద్, మేజర్ న్యూస్(సిటీ ప్రతినిధి): డా.బి. ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అపోలో ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ కేర్ మేనేజ్మెంట్, కృష్ణ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, దారూ సలాం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్తంగా ఎం.బి.ఏ (హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్మెంట్) లో ప్రవేశం కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ. పుష్పా చక్రపాణి, మేనేజ్మెంట్ విభాగ డీన్ ప్రొ. ఆనంద్ పవార్, రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి, అపోలో హాస్పిటల్ అధికారిణి ప్రొ. విజయ రుద్ర రాజు, కిమ్స్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ప్రొ.రవి కుమార్, యూనివర్సిటీ అధికారులు ప్రొ. రబింద్రనాథ్ సోలమన్, ప్రొ. పల్లవీ కబ్డే, ప్రొ. కిరణ్మయి, డా. వెంకటేశ్వర్లు, డా. భోజు శ్రీనివాస్, డా. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎం.బి.ఏ (హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్మెంట్) ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది ఫిబ్రవరి 15 వరకు అని విశ్వవిద్యాలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మార్చ్ నెలలో హైదరాబాద్ అర్హత పరీక్షను నిర్వహిస్తారని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయ పోర్టల్ను.. లేదా వెబ్ సైట్ ... సంప్రదించొచ్చని సూచించారు. పూర్తి వివరాలకు - 040-23680441/453, - 040-23556850/23543269, ... ; -040-9949362459, .. ; మరియు -040- 24802 632/970 400 9232 లలో సంప్రదించొచ్చని సూచించారు.

# కనుమ సందర్భంగా వృషభ, గోవత్స సహిత పూజ



వనస్థలిపురం,మేజర్న్యూస్ః సంస్కార భారతి రంగారెడ్డి జిల్లా సమితి వనస్థలిపురం, వనస్థలిపురం భక్త సమాజం సంయుక్తంగా సంక్రాంతి సందర్భంగా కనుమ రోజున ప్రత్యేకంగా వృషభ, గో వత్స సహిత గోపూజ కార్యక్రమం, పితృ దేవతలకు తర్పణాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెల్లూరు సత్యనారాయణమూర్తి, మంగపతి రావు, డా. సిరిపుర పు అప్పారావు, రవిశర్మ, సిస్థ సీతారామశర్మ, కృష్ణాదిశేషు, ఈ టీవి శ్రీరామ్, వనస్థలిపురం భక్త సమాజం కార్యవర్గ సభ్యులు పాల్గొని గో మాత అనుగ్రహాన్ని పొందారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# ముగిసిన క్రీడా సంబరాలు..!

★ సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో క్రీడల నిర్వహణ ★ క్రీడల్లో గెలిచిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 16) : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని మంచాల, లింగంపల్లి, చిత్తాపూర్, ఆరుట్ల, బండలేమూర్, జాపాల, లోయపల్లి, ఆగపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. కాగజ్‌ఘట్ గ్రామంలో నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందుకూరి జగన్ హాజరై, విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమన్నారు. క్రీడలు శారీరక, మానసిక, వికాసానికి దోహదపడతాయని తెలిపారు. సాధించాలన్న తపన, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయాలు సొంత మవుతాయన్నారు. క్రీడాకారులు నిరంతర క్రమశిక్షణతో మెలిగి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.






# మృతుల కుటుంబాలకు మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి రూ. 10వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 16): కడ్తాల్ గ్రామంలో గతకొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పల్లుగూడెం రాములు అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 15న రాత్రి మృతిచెందాడు. అదేవిధంగా మాధారం గ్రామానికి చెందిన చిలుకల పుల్లమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మొదటగా రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి మృతుడి కుటుంబీకులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా చిలుకల పుల్లమ్మ కుటుంబీకులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు ఉన్న లేకున్నా ఆపదలో ఉన్నవారికి అండగా వుంటూ ప్రజాసంక్షేమమే తన ధ్యేయమని, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి కృషిచేస్తానని తెలిపారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత సమయంలో మాజీ సర్పంచ్ వెంట మాజీ మార్కెట్‌కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు నర్సింహ్మా, మూడ బాలయ్య, మూడు యాదయ్య, జంగయ్య, కేశని బుచ్చయ్య, బొల్ల సత్యనారాయణ, నర్సింహ్మా, మూడ అశోక్, బిక్షపతి, బాబులు, పాండు, శేఖర్ తదితరులు ఉన్నారు.




# ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

## నల్లజెర్వు ప్రీమియర్‌లీగ్ క్రికెట్‌పోటీల విజేతలకు పార్టీలకతీతంగా బహుమతులు అందజేసిన నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16):ప్రతిభకలిగిన క్రీడాకారులందరిని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని నల్లజెర్వు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అన్నారు. గ్రామీణ క్రీడాకారులంతా తమలోని ప్రతిభాపాఠవాలను చాటి ఉన్నతస్థాయిలకు ఎదగాలని వారు కోరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రీమియర్‌లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన కట్ట చిత్తరంజన్ జట్టుకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోదాసు వెంకటయ్య 10వేల 116 రూపాయల బహుమతితో పాటు ద్వితీయస్థానంలో నిలిచిన కట్ట అనిల్ జట్టుకు గ్రామానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి వెంకట్‌రెడ్డి 7వేల 116 రూపాయల బహుమతిని అందజేశారు. అదేవిధంగా గ్రామంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నల్లజెర్వు తాజా మాజీ సర్పంచ్ రెడ్డి మాలతికృష్ణారెడ్డి సొంత నిధులతో కీ్రండా మైదానం చదును, శుభ్రం చేయించగా బిజెపి సీనియర్ నాయకులు రెడ్డి తిరుపతిరెడ్డి సొంత నిధులతో రెండు జట్ల క్రీడాకారులకు టీషర్టులను అందజేశారు. అదేవిధంగా గ్రామనాయకులు కల్లు దర్శన్‌రెడ్డి రెండు జట్లకు టీషర్టులను అందజేయగా, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ సొంత నిధులతో విజేతగా నిలిచిన రెండు జట్లకు షీల్డ్‌లను సమకూర్చారు. అంతేగాకుండ స్థానిక నాయకులు లిక్కి హరీష్‌రెడ్డి టోర్నమెంట్‌లో బ్యాట్లు, కట్ట జగన్ క్రీడాకారులకు కిట్టు అందజేయగా బోదాసు శివ వికెట్లు అందజేయడం జరిగింది. అదే విధంగా టోర్నమెంట్‌లో ఓటమికి గురైన రెండు జట్లుకు ఒక్కో జట్టుకు 3016 రూపాయల చొప్పున 6వేల 32 రూపాయల కన్సోలేషన్ ప్రైజ్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోదాసు వెంకటయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా జట్ల క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధనకోట మైసమ్మ ఆలయ నిర్మాణానికి రూ.5116/ల విరాళం



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 16): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో ధనకోట మైసమ్మ ఆలయ నిర్మాణానికి స్థానిక జంగిలి కిష్టయ్య కుమారుడు జంగిలి సురేందర్ దంపతులు 5వేల 116 రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు ముమ్మరంగా కొనసాగుతున్న అమ్మవారి ఆలయాన్ని గురువారం సురేందర్ దంపతులు సందర్శించి నిర్వాహకులకు విరాళం నగదును అందజేశారు. ఈసందర్భంగా సురేందర్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి గ్రామస్థులతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకువచ్చి విరివిగా విరాళాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయనిర్వాహకులు పాల్గొన్నారు.

# వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల సభను విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 16): ఫిబ్రవరి 7న నిర్వహించే వెయ్యి గొంతులు, లక్ష డప్పుల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఎమ్మార్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, రావుగాళ్ళ బాబు మాదిగ ఆదేశాల మేరకు గురువారం కందుకూరు మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్పి అధ్యక్షులు గానుగుపేట జంగయ్య, ప్రజా ప్రతినిధులు మాజీ జడ్పిటిసి పెద్దరామయ్య, మాజీ ఎంపిటిసి మాజీ కొమ్మగళ్ళ జంగయ్య, చిర్ర సాయిలు మాదిగ, మాజీ సర్పంచ్ మస్కు బాబు, అందుగుల కృష్ణ మాదిగ, ఆలేటి కృష్ణ, పాప గళ్ళ జంగయ్య, కే. భాస్కర్ మాదిగ, ఎన్. భరత్, జబ్బార్ గూడ మాజీ ఉపసర్పంచ్ పాండు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఏ ఒక్క పార్టీకి శాశ్వతం కాదు

▶▶ రుణమాఫీలో మాటతప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ▶▶ ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులను పోలీసులతో అరెస్టు చేయించడం ▶▶ తెలంగాణలో రాక్షస పాలన:షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 16):రైతు రుణమాఫీపై వ్యతిరేకతనుంచి డైవర్ట్ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును అరెస్ట్ చేయడనికి కుట్ర పన్నుతుందని జల్ పల్లిమున్సిపాలిటి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్‌అన్నారు. గురువారం ఎర్రకుంటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ. రుణమాఫీ పూర్తిగా చేయనందుకు సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 2018లో కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పిన రేవంత్ రెడ్డి, మాట తప్పారని, ఇప్పుడు రుణమాఫీలో మాటతప్పడమే కాకుండా పోలీసులతో అక్రమ కేసులో బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయించడం తెలంగాణలో రాక్షస పాలన సాగుతుందానడానికి నిదర్శనమన్నారు.రానున్న స్థానిక ఎన్నికలలో రైతులు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పడానికి ఎదురుచూస్తున్నారన్నారు. పోలీసులు శాంతి భద్రతలను కాపాడాలని కాంగ్రెస్ నాయకుల ఆదేశాలపై దౌర్జన్యం చేస్తే ఆంధ్రప్రదేశ్ లో వైసిపి ఆదేశాలపై పని చేసిన పోలిస్ అధికారులు ఇప్పుడు ఎదురుకుంటున్న ఇబ్బందులను గుర్తించాలని, అధికారం ఏ ఒక్క పార్టీకి శాశ్వతం కాదన్నది పోలీస్ అధికారులు గమనించాలన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి, క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి : మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 16): యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ,క్రీడల్లో రాణించాలని మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మండలంలోని కందుకూరు లో ఐపీఎల్ 6– సీజన్ ముగింపు కార్యక్రమములో గురువారం విజేతలకు నగదు బహుమతులు, మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ... యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. క్రీడలు స్నేహభావని పెంపొందించి,శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరమన్నారు. స్థానిక యువతతో కాసేపు క్రికెట్ ఆడి వారిలో క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. మొదటి బహుమతి బొక్క జంగారెడ్డిరూ.25 వేలు, ద్వితీయ బహుమతి సరికొండ పాండు రూ.15 వేలు అందించారు. సురసాని వీరారెడ్డి బ్యాట్లు, బాల్స్ అందించారు. జట్లకు స్పాన్సర్ చేసిన వారికి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్, పాముల కృష్ణ, గాదే కుమార్, జగదీష్ ,సూపర్ కృష్ణారెడ్డి ,సరికొండ జగన్, అజీజ్, శ్రీనివాస్, ఎడ్ల ఉదయ్, రాజశేఖర్, ఆర్. శేఖర్, ప్రశాంత్, పాండు గౌడ్, కార్తీక్, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి : ఈటల రాజేందర్

## రాంపల్లిలో రూ. 1.5 కోట్లతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ కీసర మేజర్ న్యూస్ (జనవరి, 16):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం రాంపల్లిలో రూ. 1.5 కోట్ల నిధులతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (అర్బన్ హెల్త్ సెంటర్) నిర్మాణానికి గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. అర్బన్ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, డయగ్నోస్టిక్ సెంటర్లు, ఆశా వర్కర్లకు నిధులు అందించి ప్రజారోగ్యం కోసం కట్టుబడి ఉంది అని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పూర్తి ద్వారా రాంపల్లి ప్రజలకు ప్రయోజనం:ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తవడం ద్వారా నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి ప్రజల వైద్య అవసరాలు తీర్చబడతాయనీ, అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు వేగంగా పూర్తి కావాలని ప్రజలు కోరుతున్నారని ఈటల అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు.రాంపల్లి ప్రాంతంలో ఈ ఆరోగ్య కేంద్రం ప్రారంభమైతే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# మేడ్చల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిగా నిలీష నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 16): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిగా నిలీష నియమితులయ్యారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ఫుడ్ సేఫ్టీ అధికారి జగన్నాథం ఇంతవరకు మేడ్చల్ జిల్లాకు ఇన్చార్జ్‌గా పనిచేశారు. నిలీష నియామకంతో మేడ్చల్ జిల్లాకు పూర్తి స్థాయి ఫుడ్ సేఫ్టీ అధికారి లభించినట్లైంది. ప్రస్తుత కాలంలో కల్తీ ఆహార పదార్థాల విస్తృత ప్రభావం నేపథ్యంలో ఈ నియామకానికి కీలకత పెరిగింది. అయితే, ప్రభుత్వ శిక్షణ పూర్తైన తర్వాతే నిలీష పూర్తిస్థాయి బాధ్యతలు చేపడతారని ఆమె తెలిపారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 16): మజీద్ పూర్ గ్రామానికి చెందిన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి గారి తల్లి తుంకి మల్లమ్మ (90) వయోభారంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నూతనంగా ఏర్పాటైన స్ఫూర్తి అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంకి వెంకటేష్ (ఆర్టీసీ), జీడిమెట్ల మల్లేష్, తుంకి మల్లేష్ (పోలీస్), అంతాయిపల్లి నాగేష్, అన్ననీగల్ల మహిపాల్, తుంకి నరసింహ, తుంకి బాబు, తుంకి కుమారస్వామి, తుంకి కుమార్ (మాజీ ఉప సర్పంచ్), ఉద్దమరి వెంకటేష్, అంతాయిపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కీసర మండలంలో భూముల సర్వే పర్యవేక్షణ

★ జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశాలు ★ భూముల సర్వేలో ఆధునిక పద్ధతులు, సమగ్ర నివేదికలు: కీసర తహసీల్దారుకు దిశానిర్దేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర మేజర్ న్యూస్, మేజర్ న్యూస్ (జనవరి 16): కీసర మండలంలో భూముల సర్వే పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ కీలక ఆదేశాలు జారీ చేశారు. గురువారం రోజు క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి, వ్యవసాయానికి అనువైన భూములను గుర్తించి, సేకరించిన వివరాలను జాగ్రత్తగా డేటా ఎంట్రీ కోసం సిద్ధం చేయాలని తహసీల్దారుకు సూచించారు.

ముఖ్యాంశాలు:

1. జిపిఆర్ మ్యాప్ ఆధారంగా పరిశీలన: గ్రామాల వారీగా సర్వే నంబర్ల ఆధారంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూముల గుర్తింపు.
2. నివేదికలు తయారీ: క్షేత్రస్థాయి తనిఖీల ఆధారంగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి డేటా ఎంట్రీకి సమర్పణ.
3. సర్వేయర్ల సహకారం: లే అవుట్లు, నాలాలుగా మారిన భూములు, ఇండస్ట్రీలకు సంబంధించిన వివరాల సేకరణ.

ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డితో కలెక్టర్ గౌతం చీర్యాల, గోధుమకుంట గ్రామాల సర్వే నంబర్ల పరిశీలన చేసి అవసరమైన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, తహసీల్దారు అశోక్ కుమార్,మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత,ఎఈఓ వందన, ఆర్ఐలు,సర్వేయర్, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

★ సిపిఎల్ ప్రీమియర్ లీగ్ లో ఎస్.ఆర్.హెచ్ జట్టు ఘన విజయం

★ యువజన నాయకులు పాండు ముదిరాజ్



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 16): యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని యువజన నాయకులు పాండు ముదిరాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఎల్ ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన చెట్లకు స్థానిక నాయకులతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దారుడ్యాం పెరుగుతుందని అన్నారు గ్రామీణ ప్రాంత యువకుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికే టోర్నమెంట్లో నిర్వహిస్తున్నామని అన్నారు. సిపిఎల్ ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన ఎస్ ఆర్ హెచ్ జటుకు మొదటి బహుమతి షీల్డ్ తో పాటు 10000/- నగదు అందజేశారు. రన్నర్ గా నిలిచిన డిసి జట్టుకు సీల్డ్ తో పాటు 5000/-నగదు అందజేశారు గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడా రంగాల్లో రాణించి గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సింలు రవీందర్ రెడ్డి దుర్గాప్రసా ద్ ఆర్గనైజర్లు బాలరాజ్ ,గణేష్, అనిల్, ఇరు జట్ల కెప్టెన్ లు రాము, యాదయ్య యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలి

★ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (జనవరి 16): ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు.గురువారం నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేపడుతున్న పనులు, వట్టి మీనపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు, పులుమామిడి పొలాల్లో రైతు భరోసా సర్వేలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులను కేటాయించడం జరుగుతుందని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు కూడా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మత్తులను వారం రోజుల లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో లైట్లు, ఫ్యాన్లు సరిపడే విధంగా అమర్చుకోవాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి కిటికీలు, వెంటిలేటర్లకు దోమతెరల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా భవనం పైన చెత్తాచెదారం తో పాటు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధిపరిచేందుకు నిధులను కేటాయించడం జరిగిందని ఇందులో భాగంగానే నవాబ్ పెట్ ఆసుపత్రిని ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లాలోని 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అన్ని వసతులతో అభివృద్ధి పరచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వట్టిమీనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే , రైతు భరోసా సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా ను అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా వట్టిమీనపల్లి అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశా లను సందర్శించి సామ్ మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఇంటింటి సర్వేతో కొత్త రేషన్ కార్డుల జారీ



కొడంగల్, జనవరి 16 (మేజర్ న్యూస్): ఇంటింటి సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ మండలంలో 1068, మున్సిపాలిటీలో 294 దరఖాస్తులు కొత్త రేషన్ కార్డుల కోసం అందినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

# సాగులో ఉన్న భూములను గుర్తించేందుకు అధికారుల సర్వే



కొడంగల్, జనవరి 16 (మేజర్‌న్యూస్): రైతు భరోసా కోసం సాగులో ఉన్న భూములను గుర్తించేందుకు సర్వే ప్రారంభించినట్లు కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కొడంగల్ పట్టణంలో సాగులో ఉన్న వ్యవసాయ భూములను గుర్తించేందుకు ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏవో బీ.పూజ, ఏఈవో రాజు రాథోడ్‌తో కలిసి సర్వేను ప్రారంభించారు. సాగులో ఉన్న భూములకే రైతు భరోసా అందించాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు.

# 14వ డివిజన్‌లో అక్రమంగా నిర్మిస్తున్న

# భారీ షెడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

- కమిషనర్, మేయర్‌కు కో ఆప్షన్ శ్వేతముఖేష్ వినతి
- ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చిన అధికారులు పట్టించుకోవడంలేరు: కో-ఆప్షన్ సభ్యురాలు కుతాడి శ్వేత ముఖేష్
- పేదల ఇళ్లు కూలుస్తున్నారు...కార్పోరేటర్ల షెడ్లను కాపాడుతున్నారు? : కోఆప్షన్






జవహర్ నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 16): జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని సర్వే నంబర్ 499లో విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కో-ఆప్షన్ సభ్యురాలు కుతాడి శ్వేత ముఖేష్ అధికారులను కోరారు. గురువారం 14వ డివిజన్‌లో ఫైరింగ్‌రేంజ్ ప్రభుత్వ పాఠశాల ఎదుట అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న భారీ షెడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతూ కమిషనర్ డాకు నాయక్, మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్‌లకు కో-ఆప్షన్ సభ్యురాలు కుతాడి శ్వేత ముఖేష్ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కో ఆప్షన్ సభ్యురాలు కుతాడి శ్వేత ముఖేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 499లో ఖాలీగా ఉన్న స్థలాన్ని కొందరూ ప్రజాప్రతినిధులు, నాయకులు కబ్జా చేసి షెడ్ల నిర్మాణాలు చేస్తున్నారని తాహసిల్దార్, కమిషనర్‌కు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేరని తెలిపారు. ప్రధాన రహదారిలో ఉన్న కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాలకు కొందరు కార్పోరేటర్లు బిల్ కలెక్టర్లతో కుమ్మక్కై తమ బినామీల పేరు మీద అక్రమంగా ఇంటి పన్నులు , విద్యుత్ మీటర్లు తీసుకుని భారీ షెడ్ల నిర్మాణం చే స్తు కబ్జాలకు పాల్పడుతున్నారని వెల్లడించారు. 60, 80 గజాల్లో పేదలు నిర్మించుకుంటున్న చిన్న గదులను కూల్చివేస్తున్న అధికారులు , 14వ డివిజన్‌లోని అక్రమ షెడ్ల నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో అధికారులు తెలపాలన్నారు. వెంటనే అనుమతులు లేని భారీ షెడ్లపై చర్యలు తీసుకుని, ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి పరిరక్షించి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈవిషయంపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ షెడ్లకు ఎలాంటి అనుమతులు లేవని, కచ్చితంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆమె తెలిపారు.

## ప్రభుత్వ పరిమితులు మించి నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్‌లో పరిమితులు మించి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు గురువారం రోజున ఫిర్యాదు చేసారు. వెంటనే అధికారులు పరిమితులు మించి నిర్మిస్తున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## కొత్త రేషన్ కార్డు సర్వేలో కాంగ్రెస్ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్‌లోని న్యూ అశోక్ నగర్, అంబర్ నగర్, కౌసర్ మజీద్ ఏరియాలో రేషన్ కార్డు దరఖాస్తుదారుల సర్వేలో పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. లావణ్య, సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ అధికారులు, జీహెచ్‌ఎంసి ఎంటమాలజీ డిపార్ట్‌మెంట్ పాల్గొన్నారు.

## జనవరి 24 మంచిర్యాలలో జరిగే ఐక్యతా సభను జయప్రదం చేయండి

### ప్రగతి శీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు సంధ్య




వనస్థలిపురం,మేజర్‌న్యూస్:మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం లక్ష్యంగా అభ్యుదయ మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు ) ను స్థాపించారని, ఆనాటి నుండి మహిళలపై హింసకు, వేదింపులకు, అశ్లీల, అసభ్య, సంస్కృతికి, సాహిత్యానికి, వరకట్న వేదింపులు, వ్యాఖ్యలకు, లైంగిక అత్యాచారాలకు వ్యతిరేకంగా తన కార్యక్రమాలను ప్రారంభించిందని పి.ఓ.డబ్ల్యు జాతీయ నాయకురాలు సంధ్య తెలిపారు. అధిక ధరలకు, అవినీతికి, నిరుద్యోగానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పాలుపంచుకుందని, ప్రత్యేక మహిళా సంఘాల అవసరం లేదనే వాదనను తిరస్కరించిందన్నారు. గురువారం నగరంలో జరిగిన సమావేశంలో జాతీయ నాయకులు సంధ్య, ఘాన్సీ పాల్గొని సమాజంలో జీవనోపాది లేని పరిస్థితులను కల్పిస్తున్న కార్పోరేటీకరణకు, పురుషాధిక్యాన్ని స్థిరీకరిస్తున్న మతోన్మాదానికి, ప్రభుత్వాల మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంఘటిత మహిళా ఉద్యమాల నిర్మాణమే మహిళా సంఘాల ప్రధాన కర్తవ్యంగా పి.ఓ.డబ్ల్యు ముందుకు వచ్చిందని, ఈ నేపథ్యంలో జనవరి 24వ తేదీన మంచిర్యాలలో రెండు ప్రగతి శీల మహిళా సంఘాల ఐక్యతా సభను జయప్రదం చేయాలని, మహిళా ఉద్యమ నిర్మాణంలో ప్రధాన భూమికను పోషించాలని వారు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అనసూయ, ప్రధాన కార్యదర్శి అందె మంగ, యం. జ్యోతి, కె. జ్యోతి, ఊకె పద్మ, ఆర్.సీత, వై. గీత, జానకి, నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

## నవ్వుకుందాం రండి

హైదరాబాద్ హ్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో, తెలుగు విశ్వవిద్యాలయం ఆవరణలో ఉన్న ఓపెన్ ఆడిటోరియంలో 18న, వినోద భోజనంబు శీర్షికతో, నవ్వుల నజరానా కార్యక్రమాన్ని ప్రముఖ రచయిత, సినీ దర్శకుడు స్వర్గీయ జంధ్యాల జయంతి సందర్భంగా హాస్య కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త, దూరదర్శన్ పూర్వ అధికారి ఓలేటి పార్వతీశం, సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు పాల్గొంటారని హైదరాబాద్ హ్యూమర్ క్లబ్ డైరెక్టర్లు యల్.యస్.ఆర్.మూర్తి, శరత్ చంద్ర, మోహనకృష్ణ, కె.కె.రామచంద్ర మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జంధ్యాల దర్శకత్వంలో వచ్చిన సినిమాల్లోని శాస్త్రీయ నృత్యాలు లక్ష్మి వైష్ణవి ప్రదర్శన, గాయనీ గాయకులు స్వర కళ్యాణి, శేఖర్, రవిశంకర్ టాకూర్, అనూష, ఉదయలక్ష్మి ల సంగీత విభావరి మరియు హాస్య కార్యక్రమాలు మోహనకృష్ణ, యల్.యస్. అర్.మూర్తి, అర్.వి.రమణ, మర్యాద రామన్న ఫేం భవానీ శంకర్, శోభ, జ్యోతి, శారద, జి.వి.లక్ష్మి, కుటుంబరావు, కుమారశర్మ తదితర బృందం ప్రదర్శనలు ఉంటాయని, హాయిగా నవ్వుకునే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని మోహనకృష్ణ తెలిపారు. : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## చాంద్రాయణగుట్టలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం




చార్మినార్ మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని చాంద్రాయణగుట్టలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. పి రమాదేవి ఆద్వర్యం లో చాంద్రా యణగుట్ట నియోజకవర్గం ఉప్పుగూడ లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున కొనసాగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్ర`మానికి ముఖ్య అతిథిగా నాగు నగేష్ హైద్రాబాద్ పార్లమెంటు కో ఆర్డినేటర్ మరి యు బి వై శ్రీకాంత్ రూప సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత



జవహర్ నగర్, మేజర్‌న్యూస్: కాప్ర మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని సర్వే నంబర్ 43, 44, 45, 706 ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధి కారులు గురువారం కూల్చి వేశారు. మల్కారం, అరుం దతినగర్‌లలో నిర్మించిన 5 గదులను జెసిభి యంత్రం సహాయంతో కూల్చివేశారు. ఈసందర్భంగా తాహసిల్దార్ టి సుచరిత మాట్లాడుతూ...అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిని కూల్చివేశామన్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆర్‌ఐ రమేష్, జూనియర్ అసిస్టెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..హైకోర్టు జడ్జిగా నియమితులైన నందికొండ నర్సింగరావును గురువారం తెలంగాణ రజక సంఘాల సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దాపురం కమారస్వామి మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బర్లపాటి జయరాం,ఏపీ టూరిజం కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ లోగిడి జయ్య,రజక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ కొన్ని సంపత్,రజక సంఘాల సమన్వయ కమిటీ ముఖ్య సలహాదారులు కోట్ల శ్రీనివాస్,మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్లపాటి అరవింద్ లు పాల్గొన్నారు.